నోముల భగత్‌ను ఆశీర్వదిస్తున్న మాజీ సీఎం కేసీఆర్

కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే భగత్

ఘనంగా మాజీ ఎమ్మెల్యే భగత్ జన్మదిన వేడుకలు

కార్యకర్తలతో కలిసి కేక్ కట్‌చేసిన నోముల భగత్

హాలియా, అక్టోబర్ 10 : నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ జన్మదిన వేడుకను గురువారం హాలియాలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హాలియాకు తరలి వచ్చి తమ అభిమాన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలతో కలిసి నోముల భగత్ కేక్ కట్ చేశారు. అనంతరం సాయి బృందావనం కాలనీలో మొక్కలు నాటారు. కార్యకర్తలు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. 30 మంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజలమధ్యే ఉంటానని, బీఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. అనంతరం హైదరాబాద్ వెళ్లి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసి వారి ఆశీస్సులు తీసుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, పిడిగం నాగయ్య, రవినాయక్, తాటి సత్యపాల్, హాలియా పట్టణ అధ్యక్షుడు వడ్డె సతీశ్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ధనుంజయ్, జవ్వాజి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ నల్లగొండ సుధాకర్, కౌన్సిలర్లు, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు కృష్ణయ్య, ధర్మారెడ్డి, మజ్జిగపు వెంకట్రాంరెడ్డి, యడవల్లి నాగరాజు, దేవస్థానకమిటీ మాజీ చైర్మన్ రాయన బోయిన రామలింగయ్య, మాజీ ఎంపీటీసీ వెంకటయ్య, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఉత్తూరి శ్రీనివాస్‌రెడ్డి, సురభి రాంబాబు, నాయకులు లింగయ్య, గోపాల్‌రెడ్డి, సైదాచారి, బందిలి సైదులు పాల్గొన్నారు.

త్రిపురారంలో..

త్రిపురారం : బీఆర్ఎస్ మండల కార్యదర్శి పామోజు వెంకటాచారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నిడమనూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కామెర్ల జానయ్య, అనుముల శ్రీనివాస్‌రెడ్డి, జంగిలి శ్రీనివాస్, వెంకన్నయాదవ్, గుండెబోయిన వెంకన్న, బైరం కృష్ణ, దస్తగిరి, దైద రవి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి పక్కన యూటీఎఫ్ నాయకులు

టీచర్ ఎమ్మెల్సీ యూటీఎఫ్ అభ్యర్థిగా అల్లుబెల్లి నర్సిరెడ్డి

రామగిరి, అక్టోబర్ 10: ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా టీఎస్ యూటీఎఫ్ తరపున ప్రస్తుత ఎమ్మెల్సీ అల్లుబెల్లి నర్సిరెడ్డిని మరోమారు నిలుపాలని సంఘం రాష్ట్ర కమిటీ నిర్ణయించినట్లు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జంగయ్య, చావ రవి తెలిపారు. జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నర్సిరెడ్డి ఐదున్నర సంవత్సరాలుగా శాసన మండలి సభ్యుడిగా విద్యారంగ అభివృద్ధికి, ఉపాధ్యాయుల సంక్షేమానికి ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. ఆయన సేవలకు గుర్తింపుగానే మరో మారు శాసన మండలి అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలు సంఘాలు నర్సిరెడ్డి అభ్యర్థిత్వానికి మద్దతు తెలిపాయి.

సమస్యల పరిష్కారానికి కృషిచేశా : నర్సిరెడ్డి

ఎమ్మెల్సీ అల్లుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తాను నిరంతరం ప్రభుత్వ విద్యను కాపాడేందుకు, ఉపాధ్యాయులు, అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి కృషి చేశానన్నారు. విద్యారంగంలో వివిధ స్థాయిలో ఉన్న ప్రభుత్వ, మోడల్ స్కూల్స్, గురుకులాలు, కేజీబీవీ, కాంట్రాక్టు జూనియర్ అధ్యాపకుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేశానని తెలిపారు. ఇక ముందు కూడా అదే దిశలో పని చేస్తానని హామీ ఇచ్చారు. సమావేశంలో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాములు, రాష్ట్ర కార్యదర్శి ఎం.రాజశేఖర్‌రెడ్డి, నాగమణి, నల్లగొండ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఎడ్ల సైదులు, పెరుమాళ్ల వెంకటేశం, యాదాద్రి కార్యదర్శి యాదయ్య, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు సోంబాబు, రిటైర్డ్ అధ్యాపకుడు అక్కెనపల్లి మీనయ్య, మోడల్ స్కూల్స్ రాష్ట్ర కన్వీనర్ కొండయ్య, మైనార్టీ, బీసీ, సోషల్ వెల్ఫేర్ రాష్ట్ర నాయకులు రాంబాబు, నాగరాజు, విజయ్, భరత్, పాలిటెక్నిక్ కళాశాలల నాయకులు, ఉమ్మడి జిల్లా యూటీఎఫ్ బాధ్యులు పాల్గొన్నారు.

ఘనంగా సద్దుల బతుకమ్మ

- జిల్లా వ్యాప్తంగా పూల పండుగ
- బతుకమ్మలతో తరలివచ్చిన మహిళలు, యువతులు
- సంబురంగా సాగిన వేడుక

రామగిరి, అక్టోబర్ 10: తొమ్మిది రోజులుగా సాగుతున్న బతుకమ్మ సంబురాలు గురువారం సద్దుల బతుకమ్మతో ముగిశాయి. ఈ సందర్భంగా మహిళలు రంగు, రంగుల పూలతో బతుకమ్మలను తయారుచేసి ఆలయాలు, ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ప్రాంతాలకు తరలివచ్చారు. ఆయా ప్రాంతాల్లో మహిళలు, యువతులు బతుకమ్మ ఆడిపాడారు. జిల్లా కేంద్రంలోని తులసీ నగర్, రామగిరి సీతారామచంద్రస్వామి ఆలయాల ఆవరణలో మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి ఆడిపాడారు. అనంతరం వల్లభరావు చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

నల్లగొండలోని శ్రీకృష్ణ ఆలయం వద్ద, రామగిరిలోని రామాలయం వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు

విద్యానగర్‌లో బతుకమ్మలతో మహిళ, చిన్నారులు

బతుకమ్మతో మాలె శరణ్యారెడ్డి

మిర్యాలగూడ :బతుకమ్మలను తీసుకెళ్తున్న మహిళలు, యువతులు

గుండ్లపల్లిలో బతుకమ్మతో యువతి

నకిరేకల్ : బతుకమ్మలను తీసుకెళ్తున్న మహిళలు

వేములపల్లి మండలం శెట్టిపాలెంలో

దేవరకొండ పట్టణంలో బతుకమ్మలకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

నల్లగొండలోని న్యూ తిరుమలనగర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు, యువతులు

మిర్యాలగూడ రూరల్ : జప్తివీరప్పగూడెంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

మిర్యాలగూడటౌన్ : బంగారుగడ్డ వాసవీకన్యకాపరమేశ్వరి ఆలయం వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు

చర్లపల్లిలోని బాలాజీ టౌన్‌షిప్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు, యువతులు

చర్లపల్లిలోని నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు

వేములపల్లి : మండల కేంద్రలో బతుకమ్మలతో మహిళలు, చిన్నారులు

అడవిదేవులపల్లి మండల కేంద్రంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు, గ్రామస్తులు

చండూరు : మండల కేంద్రంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు, చిన్నారులు

మర్రిగూడ : మండల పరిషత్ కార్యాలయంలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఉద్యోగులు

మునుగోడు : మండల కేంద్రంలోని శివాలయం ఆవరణలో సద్దుల బతుకమ్మ ఆడుతున్న మహిళలు

చిట్యాల : పట్టణంలోని కనకదుర్గ దేవాలయం వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు

శాలిగౌరారం : బతుకమ్మ వేడుకల్లో పాల్గొనేందుకు వెళ్తున్న మహిళలు, యువతులు

కేతేపల్లి : కొత్తపేట గ్రామంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు, యువతులు, చిన్నారులు

హాలియా : బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు

గుర్రంపోడ్ ఎంపీడీఓ కార్యాలయంలో బతుకమ్మ ఆడుతున్న ఎంపీడీఓ మంజుల, ఉద్యోగులు

త్రిపురారం : మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న తాసీల్దార్ ప్రమీల

నల్లగొండలోని వీటీ కాలనీలో బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న మహిళలు

ముగిసిన ఎన్‌సీసీ శిక్షణ శిబిరం

రామగిరి, అక్టోబర్ 10: నల్లగొండలో సెయింట్ ఆల్ఫోన్స్ హైస్కూల్‌లో ఈ నెల 2 నుంచి నిర్వహిస్తున్న ఎన్‌సీసీ వార్షిక క్యాంపు గురువారంతో ముగిసింది. ఈ సందర్భంగా నిర్వహించిన ముగింపు వేడుకల్లో ఎన్‌సీసీ 31(టీ) బెటాలియన్ కమాండింగ్ అధికారి లక్షారెడ్డి పాల్గొని ప్రతిభ కనబర్చిన క్యాడెట్స్‌కు బహుమతులు, సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమంలో లెఫ్టినెంట్ కల్నల్ శశిధర్, సుబేదార్ మేజర్ ఎల్. మాధవరావు, ఎన్‌సీసీ అధికారి శీలం భద్రయ్య పాల్గొన్నారు.

నందికొండలో బతుకమ్మతో యువతి

నల్లగొండలోని విద్యానగర్ పార్క్‌లో బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న మహిళలు

నార్కట్‌పల్లి : గోపలాయపల్లి గ్రామంలో బతుకమ్మను పేర్చి తీసుకెళ్తున్న మహిళలు

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

వేలం కోసం బహిరంగ ప్రకటన
తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటి నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు/హామీదార్లకు డిమాండ్ నోటీస్‌లు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది. మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను ''ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రికోర్స్ పద్ధతి లేని విధంగా'' తేదీ: **21 అక్టోబర్, 2024న మ॥ 12.30 గం. నుండి మ॥ 3.30 గం. మధ్య** (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది. **రుణగ్రహీతలు మరియు బకాయి మొత్తం వివరాలు:**

క్ర.సం.	బ్రాంచ్ పేరు	రుణ A/c నెం.	వినియోగదారు పేరు	బకాయి మొత్తం	డిమాండ్ నోటీస్ తేది	స్థూల బరువు	నికర బరువు
1	నకిరేకల్ TG	xxxxxxxxxxxxx5722	కట్ల అపర్ణ	186585	16-జనవరి-24	30	28.6
2	నకిరేకల్ TG	xxxxxxxxxxxxx9984	మేరుగు మహేష్	162935	07-జూన్-24	30.1	28.6
3	నకిరేకల్ TG	xxxxxxxxxxxx3460	వంగల సంతోష్ కుమార్	111438	04-ఆగస్టు-24	23.1	21.1
4	భువనగిరి TG	xxxxxxxxxxxxx7061	చిప్పలపల్లి సుదర్శన్	142402	24-సెప్టెంబర్-24	30.4	27
5	మిర్యాలగూడ	xxxxxxxxxxxx4688	నిమ్మల సైదమ్మ	179891.7	24-సెప్టెంబర్-24	45.1	42.3
6	నకిరేకల్ TG	xxxxxxxxxxxx7409	వరికుప్పల శివ శంకర్ కుమార్	108630.2	24-సెప్టెంబర్-24	22	20.7
7	నల్లగొండ	xxxxxxxxxxxx7427	కంకల వాణి	100814.9	24-సెప్టెంబర్-24	28.7	25.8
8	నకిరేకల్ TG	xxxxxxxxxxxx0746	వేముల గోపి	57069	26-జూన్-23	12.1	12.05
9	భువనగిరి TG	xxxxxxxxxxx0035	మారబోయిన గోపీచంద్	68493	30-జూలై-24	17.8	15.9

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/వేలం తేదీని మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు అధారిటీ కలదు. వేలం ఆన్‌లైన్‌లో **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)లో **మ॥ 12.30 గం. నుండి మ॥ 3.30 గం.** మధ్య నిర్వహించబడును. సవివరమైన నియమనిబంధనల కొరకు వెబ్‌సైట్ **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావలెను.

అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్.

ఎంబీబీఎస్ విద్యార్థికి సన్మానం

విద్యార్థిని సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చందంపేట(దేవరకొండ), అక్టోబర్ 10 : ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన దేవరకొండ మండలం మర్రిచెట్టుతండాకు చెందిన నేనావత్ చందర్‌ను గురువారం మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అభినందించారు. శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాశ్, భాను, రూప్లా, పరమేశ్, వినోద్, తరుణ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తకు మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు పరామర్శ

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్10 : యార్గాన్‌పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త శేఖర్‌రెడ్డి మాతృమూర్తి అహల్యమ్మ గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకొన్న మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్‌రావు, తిప్పన విజయసింహారెడ్డి గ్రామానికి వెళ్లి అహల్యమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

నేడు నకిరేకల్‌కు మంత్రి కోమటిరెడ్డి రాక

నకిరేకల్, అక్టోబర్ 10 : రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శుక్రవారం నకిరేకల్ పట్టణానికి రానున్నారు. నకిరేకల్ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన చెవుగోని రజితా శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం, గౌడ కులస్తులకు కాటమయ్య రక్షణ కిట్ల పంపిణీ కార్యక్రమాల్లో ఆయన పాల్గొనున్నారు.

ప్రైవేటు ఆస్పత్రుల దోపిడీని అరికట్టాలని వినతి

మిర్యాలగూడ, అక్టోబర్ 10: పట్టణంలో ప్రైవేటు ఆస్పత్రుల్లో జరుగుతున్న దోపిడీని అరికట్టాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ కోరారు. ఈ విషయమై గురువారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్‌కు వినతిపత్రం అందించారు. వినతిపత్రం అందించిన వారిలో సంఘం పట్టణాధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు, ఎంఐఎం జిల్లా కార్యదర్శి ఫరూక్, బీఎంపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వజ్రగిరి అంజయ్య, అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ కన్వీనర్ శంకర్, నాయకులు పోతుగంటి సంజీవ్, శరత్‌కుమార్, మందా శేఖర్, ఎస్‌కే.ఖాసీం ఉన్నారు.

కారు ఢీకొని వ్యక్తి మృతి

వేములపల్లి, అక్టోబర్ 10: కారు ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని శెట్టిపాలెం గ్రామ శివారులో నార్కట్‌పల్లి-అద్దంకి రహదారిపై గురువారం చోటు చేసుకుంది. ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం.. శెట్టిపాలెం గ్రామానికి చెందిన సారంగి సైదులు (40) పాత ఇనుప సామాను కొనుగోలు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మిర్యాలగూడలో సామాను కొనుగోలు చేసి ఆటోలో ఇంటికి వస్తూ అన్నపరెడ్డిగూడెం క్రాస్‌రోడ్డు నుంచి శెట్టిపాలెం వైపునకు మళ్లుతుండగా మిర్యాలగూడ వైపు వెళ్తున్న షిఫ్ట్ డిజైర్ కారు ఆటోను వెనుక నుంచి ఢీకొట్టింది. దాంతో సైదులు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు 108 ద్వారా మిర్యాలగూడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుడికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు.

రైల్వే ట్రాక్‌పై వ్యక్తి మృతదేహం

మాడ్గులపల్లి, అక్టోబర్ 10: మండలంలోని కుక్కడం గ్రామ శివారులోని రైల్వే ట్రాక్‌పై గురువారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని గుర్తించినట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ రజిత తెలిపారు. కక్కడం గ్రామ శివారులో 105/7ఏ -8 మధ్య గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం పడి ఉండడాన్ని గమనించిన రైల్వే సిబ్బంది వెంటనే స్టేషన్ మాస్టర్ అభినవ్‌కుమార్‌కు సమాచారం అందించారు. మృతుడి వయస్సు సుమారు 40 సంవత్సరాలు ఉంటుందని, చేతి మీద కోసుకున్న గుర్తులు ఉన్నాయని, ముఖం ఛిద్రమైనట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆమె తెలిపారు.

గుండె పోటుతో రైతు మృతి

మునుగోడు : మండలంలోని ఊకొండి గ్రామానికి చెందిన జెల్లెల లింగస్వామి(40) గురువారం గుండెపోటుతో మృతి చెందాడు. లింగస్వామి తన చేనులో కూలీలతో పత్తి ఏరించాడు. పత్తిని ట్రాక్టర్‌లో ఇంటికి తీసుకెళ్తున్న సమయంలో గుండుపోటు వచ్చింది. కుటుంబ సభ్యులు 108లో మునుగోడు ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకరాగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

చెరుపల్లి సీతారాములుకు మాతృవియోగం

నివాళులర్పిస్తున్న మండలి చైర్మన్ గుత్తా, ఎమ్మెల్యే వీరేశం

చిట్యాల, అక్టోబర్ 10 : సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు తల్లి లక్ష్మమ్మ(96) గురువారం ఉదయం మృతి చెందారు. లక్ష్మమ్మ మృతికి ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు సంతాపం తెలిపారు. ఆమె మృత దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సీపీఎం నాయకులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, ఎండీ జహంగీర్, తుమ్మల వీరారెడ్డి, కొండమడుగు నర్సింహ, అరుణజ్యోతి, మల్లు లక్ష్మి, మల్లు నాగార్జున్‌రెడ్డి, ఆశాలత, కందాల ప్రమీల, మేక అశోక్‌రెడ్డి, జిట్ట నగేశ్, అవిశెట్టి శంకరయ్య, బి.వెంకట్, స్థానిక నాయకులు ఉన్నారు.

దుర్గామాతకు మాజీ ఎమ్మెల్యే కిశోర్ పూజలు

పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

రామగిరి, అక్టోబర్ 10: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నల్లగొండలోని రాక్‌హిల్స్ కాలనీ రోడ్ నంబర్ 5లో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం వద్ద తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు భువనగిరి దేవేందర్, 7వ వార్డు కౌన్సిలర్ మారగోని గణేశ్, నాయకులు గంజి రాజేందర్, దొడ్డి రమేశ్, మందడి చంద్రశేఖర్‌రెడ్డి, అక్కనపల్లి గణేశ్ పాల్గొన్నారు.

మోహన్‌రెడ్డికి సీపీఎం నాయకుల నివాళి

స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

చిట్యాల, అక్టోబర్ 10 : సీపీఎం నాయకుడు దివంగత సామ మోహన్‌రెడ్డి వర్ధంతిని గురువారం మండలంలోని పిట్టంపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్తూపానికి పలువురు నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. మోహన్‌రెడ్డి పార్టీకి గ్రామానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాబు, మాజీ ఉపసర్పంచ్ పరమేశ్, నాయకులు నర్సింహ, ఉడుగు సత్తయ్య, కుటుంబ సభ్యులు సామ మహేందర్‌రెడ్డి, సామ నరేశ్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

LOST ORIGINAL SSC MEMO
I JOGU CHANDRA SHEKAR REDDY, S/o.Shambi Reddy, Age:44, Occu:Agriculture, R/o. Ponugodu Vill, Garidepally Mdl. Suryapet Dist., My Original SSC Memo No.1116836 was lost while I was travelling from Ponugode Vill to Garidepally Vill., Any one found
Pls Contact: 9966576326

PLOT FOR SALE
★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 6304222202.
NT-338782

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ : 9182777626	నల్లగొండ : 9182777635	దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059	సూర్యాపేట : 9182777630	మునుగోడు : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777196	చౌటుప్పల్ : 9182777638

జిల్లా కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా వేముల రంజిత్

రామగిరి, అక్టోబర్ 10: నల్లగొండ జిల్లా కోర్టులో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా వేముల రంజిత్‌కుమార్‌ను నియమిస్తూ ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవిగుప్త ఆదేశాలు జారీ చేశారు. నల్లగొండ కోర్టులోని ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో ఆయన మూడేండ్లు పని చేయనున్నారు. రంజిత్‌కుమార్ నల్లగొండ కోర్టులో న్యాయవాదిగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.